# స్వర్గలోకపు పండ్లు

**అంశం : 143**

**స్వర్గవాసుల కొరకు స్వర్గలోకపు పండ్లు విస్తృతంగా లభిస్తాయి.**

**అంశం : 144**

**స్వర్గంలో ప్రతి ఋతువుకు చెందిన పండు ప్రతి సమయం లభ్యమవుతుంది.**

**అంశం : 145**

**స్వర్గలోకపు పండ్లను పొందేందుకై ఎవరి అనుమతినీ పొందవలసిన అవసరముండదు.**

**అంశం : 146**

**స్వర్గలోకపు పండ్ల ఖజానా ఎన్నటికీ అంతరించదు.**

**అంశం : 147**

**స్వర్గలోకపు పండ్లు కుళ్ళిపోకుండా సురక్షితంగా ఉంటాయి.**

**అంశం : 148**

**అరటి, రేగు స్వర్గంలో ఉండే పండ్లు.**

"ఇక కుడిపక్షం వారు; కుడిపక్షం వారిని (అదృష్టాన్ని) గురించి ఏమనాలి? వారు ముళ్ళు లేని రేగు చెట్లు, అరటి పండ్ల గెలలు, దూరంగా వ్యాపించి ఉండే నీడలు, ఎల్లప్పుడూ ప్రవహించే నీరు, ఎన్నటికీ అంతం కాని, నిరాటంకంగా లభించే అసంఖ్యాకమైన పండ్లు మరియు ఎత్తైన ఆసనాల మధ్య ఉంటారు." (ఖుర్ఆన్, వాఖిఅహ్: 27-33)

"దాని (స్వర్గలోకపు) ఫలాలు శాశ్వతమైనవి; దాని నీడ అంతరించదు. భయభక్తుల వారి ప్రతిఫలం ఇలా ఉంటుంది." (ఖుర్ఆన్, రఅద్ : 35)

**అంశం : 149**

**స్వర్గంలో ప్రతి స్వర్గవాసి కొరకు అతడికి ఇష్టమైన పండ్లన్నీ ఉంటాయి.**

"దైవభీతి కలవారు ఈ రోజున నీడల క్రింద సెలయేళ్ళ మధ్య ఉన్నారు. వారు ఏ పండ్లు కోరినా (అవి వారి కొరకు సిద్ధంగా ఉన్నాయి). హాయిగా తినండి, త్రాగండి, మీరు చేసి ఉండిన కర్మలకు ప్రతిఫలంగా. మేము సజ్జనులకు ఇటువంటి ప్రతిఫలాన్నే ఇస్తూ ఉంటాము." (ఖుర్ఆన్, ముర్సలాత్: 41-44)

## అంశం : 150

**స్వర్గలోకపు పండ్లు అన్నివేళలా స్వర్గవాసులకు అందుబాటులో ఉంటాయి. వారు నిలబడిన స్థితిలో, కూర్చొని ఉన్న స్థితిలో, నడుస్తూ ఉన్న స్థితిలో ఇష్టమొచ్చినప్పుడు వాటిని కోసుకొని తింటారు.**

"స్వర్గలోకపు ఛాయలు వారి పైకి వంగి నీడను ఇస్తూ ఉంటాయి. దాని పండ్లు ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటాయి. (వారు తమ ఇష్టానుసారం వాటిని తెంచుకొని తింటారు)" (ఖుర్‌ఆన్, దహ్ర్: 14)

## అంశం : 151

**స్వర్గలోకపు ఖర్జూరం జాడీ పరిమాణంలో ఉంటుంది. అది పాల కంటే తెల్లగా, తేనె కంటే తియ్యగా, వెన్న కంటే మెత్తగా ఉంటుంది.**

వివరణ కొరకు అంశం - 137 లో పేర్కొనబడిన హదీసును అధ్యయనం చేయండి.

## అంశం : 152

**స్వర్గలోకపు ఒక పండ్లగుత్తి ఎంతపెద్దగా ఉంటుందంటే ఒకవేళ అది ప్రపంచంలోకి వచ్చినట్లయితే దైవప్రవక్త సహచరుల సమూహం ప్రళయదినం వరకు దానిని తినడాన్ని ముగించజాలదు.**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) 'కసూఫ్ నమాజ్'కు సంబంధించి ఉల్లేఖించిన దాని ప్రకారం దైవప్రవక్త సహచరులు (ర) దైవప్రవక్త (స)ను ఈ విధంగా ప్రశ్నించారు: "ఓ దైవప్రవక్తా(స)! మేము మిమ్మల్ని (నమాజ్ చదువుతున్న స్థితిలో) మీరు మీ స్థలం నుంచి ఏదో వస్తువును తీసుకోవడాన్ని చూశాము. ఆ తర్వాత మీరు (ఆ వస్తువును తీసుకోవడాన్ని) విరమించుకోవడాన్ని చూశాము." అప్పుడు దైవప్రవక్త(స) ఇలా పేర్కొన్నారు: "నేను స్వర్గాన్ని చూశాను. అలాగే దానికి చెందిన ఒక పండ్లగుత్తిని తీసుకోవాలనుకున్నాను. ఒకవేళ నేను దానిని కోసుకు న్నట్లయితే ప్రపంచమున్నంత వరకు మీరు దానిని తింటూ ఉండేవారు." (దీనిని ముస్లిమ్ ఉల్లేఖించారు)[1]

## అంశం : 153

**స్వర్గలోకపు ఒక పండ్లగుత్తి ఒకవేళ ప్రపంచంలోకి వచ్చినట్లయితే భూమ్యా కాశాలలో ఉన్న జీవరాశులన్నీ తిన్నప్పటికీ అది అంతరించదు.**

హజ్రత్ జాబిర్ (ర) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స) ఈ విధంగా పేర్కొన్నారు: "నా ముందుకు స్వర్గం, అందులోని పండ్లు, పూలు, పచ్చదనం

వంటి సమస్త భోగ వస్తువులూ తీసుకురాబడ్డాయి. నేను వాటిలో నుండి మీ కోసం ద్రాక్షగుత్తిని తీసుకోవాలనుకున్నాను. కానీ ఆపివేయబడ్డాను. ఒకవేళ నేను ఆ పండ్లగుత్తిని మీ కోసం తీసుకువచ్చినట్లయితే భూమ్యాకాశాల్లోని జీవరాశులన్నీ దానిని ముగించేందుకై తింటాయి. (కానీ అది అయిపోదు.)'' (దీనిని అహ్మద్ ఉల్లేఖించారు, సహీహ్)[2]

<u>వివరణ :</u> **స్వర్గలోకపు సౌఖ్యాలను వివరించే ఇటువంటి హదీసులు ముస్లిముల కయితే ఆశ్చర్యం కలిగించవు. ఎందుకంటే వారు జమ్‌జమ్ బావి గత ఆరువేల సంవత్సరాలుగా ప్రవహిస్తూ సజీవంగా ఉండటాన్ని, దాని ద్వారా విశ్వాసులు ప్రతి సంవత్సరం ప్రయోజనం పొందుతూ ఉండటాన్ని చూస్తున్నారు. రమజాన్ మాసంలోనూ, హజ్ సందర్భంలోనూ ప్రతి వ్యక్తీ కళ్ళారా ఈ వరానుగ్రహాన్ని చూస్తాడు. ప్రజలు దానిని సంతృప్తికరంగా వినియోగించు కోవడమే కాకుండా తమ తమ పట్టణాలకు, దేశాలకు తిరిగి వెళ్తూ ఎటువంటి ఆటంకమూ లేకుండా తమ ఇష్టాను సారం తమతో తీసుకెళ్తారు. అయినప్పటికీ జమ్‌జమ్ నీటిలో ఏమాత్రం తగుదలా సంభవించలేదు, అంతరించనూ లేదు. ప్రళయదినం వరకు ఈ నీరు ఇలాగే వినియో గించబడుతూ ఉంటుంది. అల్లాహ్ తన స్తోత్రంతో కూడి పరమ పవిత్రుడు, పరమోన్నతుడు.**

## అంశం : 154

**ఖర్జూరం, దానిమ్మపండు, ద్రాక్షపండ్లు స్వర్గానికి చెందిన పండ్లు.**

వివరణ కొరకు అంశం - 128లో పేర్కొనబడిన హదీసును అధ్యయనం చేయండి.

## అంశం : 155

**అత్తిపండు స్వర్గానికి చెందిన పండు.**

## అంశం : 156

**స్వర్గంలోని పండ్లన్నీ టెంకలు లేనివయి ఉంటాయి.**

హజ్రత్ అబూ దర్దా(ర) ఈ విధంగా ఉల్లేఖించారు: దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స) సన్నిధిలో అత్తిపండ్లతో కూడిన ఒక పళ్ళెం సమర్పించబడింది. దైవప్రవక్త(స) "తినండి'' అని పేర్కొన్నారు. ఆయన (స) స్వయంగా అందులో నుంచి అత్తి పండు తిన్నారు. ఆ తర్వాత ఈ విధంగా పేర్కొన్నారు: "ఒకవేళ ఏదయినా పండు స్వర్గం నుంచి అవతరించిందని పేర్కొనవలసి వస్తే దీనినే పేర్కొంటాను. ఎందుకంటే స్వర్గలోకపు ఫలాలు టెంకలు లేకుండా ఉంటాయి. కనుక తినండి. అత్తిపండు మొలలను నయం చేస్తుంది. అలాగే కీళ్ళనొప్పులు నయమయ్యేందుకు ప్రయోజనకరం.

('తిబ్బె నబవీ' అనే గ్రంథంలో ఇబ్నె ఖయ్యూమ్ దీని గురించి ప్రస్తావించారు)[3]

## అంశం : 157

**స్వర్గవాసులు ఏదయినా చెట్టు నుంచి పండును కోసినట్లయితే దాని స్థానంలో వెంటనే కొత్త పండు ఉనికిలోకి వస్తుంది.**

హజ్రత్ సూబాన్ (ర) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స) ఈ విధంగా పేర్కొన్నారు: ''ఏ వ్యక్తయినా స్వర్గంలో పండును కోసినట్లయితే దాని స్థానంలో మరొక పండు ఉనికిలోకి వస్తుంది.'' (దీనిని తిబ్రానీ ఉల్లేఖించారు, సహీహ్)[4]

అధః సూచికలు :

1. కితాబ్ సలాతుల్ కసూఫ్
2. అన్నిహాయహ్ లి ఇబ్నె కసీర్ (2 / 367)
3. అత్తిబ్వున్నబీ, పేజీ నెం: 318
4. మజ్మఉజ్జవాయిద్ (10 / 414)